సరుబుజ్జిలి ఎస్ఐను కలిసిన లైన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : సరుబుజ్జిలి పోలిస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.నిహార్ ను బుధవారం లయన్సు క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్/దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు/సక్షం జిల్లా కన్వీనర్ లయన్.డా.ఎం.కె.మిశ్రో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా.మిశ్రో మాట్లాడుతూ దివ్యాంగుల హక్కు చట్టం అమలు కు పోలిస్ వ్యవస్థ పాత్ర ఎంతైనా అవసరం అని తెలిపారు.

మిడ్డేమిల్స్ కార్మికులకు న్యాయం చేయండి మహాప్రభో

రాంబిల్లి సత్యనారాయణ జిల్లా మధ్యాహ్న భోజన పథకం అధ్యక్షులు

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్రంలో నేతలు ఎందరు మారినా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల కష్టాలు ఎక్కడ వేసిన గొగ్గలి అక్కడనే ఉన్నది అన్న సామెతగా మిగిలిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం ఏఐటీయుసి అనుబంధ సంఘ జిల్లా అధ్యక్షులు రాంబిల్లి సత్యనారాయణ అన్నారు. స్థానిక మండల కేంద్రంలో పార్క్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. సర్కారు ఆశయాలకి అనుగుణంగా 22 సంవత్సరాల లాగైతు బడి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించే కార్మికులకు కలకాలం కష్టాలే మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సర్కార్ వంట కార్మికుల కష్టాలు కన్నీళ్లలు చూసినా రాజకీయ వేధింపులతో ఇబ్బందిలే తప్పా? వంట కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు.

వంట కార్మికుల పడుతున్న కష్టాలను గుర్తించి కొత్త సర్కారుపై కోటి ఆశలు పెట్టుకుందని ఆయన అన్నారు. పెరిగే ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని కోరారు. కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని మూడు వేల రూపాయల నుండి పదివేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు కల్పించాలన్నారు. కార్మికులకు ఏక దుస్తులు అందిస్తూ ఈఎస్ఐ, పి.ఎఫ్ సౌకర్యమునుకల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి అంజలి, అనకాపల్లి మల్లేశ్వరి, రాంబిల్లి రామలక్ష్మి, చింతకాయల ఆదిలక్ష్మి, జి.రమాదేవి, కే.ఈశ్వరమ్మ, వరహాలమ్మా తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో రైతుబజార్ ఏర్పాటుకు సహకరించాలి

ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

విశాలాంధ్ర - కొత్తూరు : రైతులు పండించే కూరగాయలు నేరుగా మార్కెట్ కు తీసుకువచ్చి అమ్మేందుకు వీలుగా నియోజకవర్గ కేంద్రం. పాతపట్నం లో రైతు బజార్ ఏర్పాటుకు సహ కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను సచి వాలయంలో కలసి పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవింద రావు, అలాగే కొత్తూరు మండల కేంద్రం లో రైతులు పండించే పంటలు నిల్వ ఉంచే ఒదుకు గానూ కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా మంత్రివర్యులు స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ఆకట్టుకున్న శిక్ష సప్తహ్ క్రీడలు

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని బి జి పుట్టుగ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు బుధవారం శిక్ష సప్త క్రీడలు హెచ్ఎం బల్లెడ బాబురావు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ రకాల గ్రామీణ క్రీడలను ఆడించారు.గ్రామీణ క్రీడలతో విద్యార్థుల శారీరిక మానసిక ప్రశాంతత ఉంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు బల్లెడ రమేష్ తెలియజేశారు. శిక్ష సప్తహలో భాగంగా విద్యా ర్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు రేపు పర్యా వరణ విద్య పై వకృత్వం డ్రాయింగ్ పోటీలు నిర్వ హించడం జరుగుతుందని హెచ్ఎం బాబు రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు భవాని ప్రసాద్, వైకుంఠరావు, జానకి, కుర గౌడ్, అనిల్ తదితరు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యంకి వెంకటరమణయ్య జయంతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134 వ జయంతి వేడుకలు బుధ వారం సంతబొమ్మాళి శాఖా గ్రంధాల య ములో ఘనంగా జరిగాయి. ఆయన చిత్ర పటానికి గ్రంథాలయాధికారి కె.రామక్రిష్ణ పూల మాల వేసి నివాళులర్పించారు. జన్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బాబురావు, రీడర్స్ ఉమామహేష్, నారాయణ, రాజు, శంకర్ పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫయర్ వితరణ

విశాలాంధ్ర - పొందూరు : గోరింట గ్రామానికి చెందిన కూన చిరంజీవిరావు తాడివలస ఉన్నత పాఠశాలకు సుమారు రూ.18 వేలు ఖరీదు చేసే వాటర్ ప్యూరిఫయర్ ను వితరణగా అందజేశారు. దీనిని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈయన కుమార్తె కూన హిమబిందు ఇదే పాఠశాలలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 553 మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు ఈ వాటర్ ప్యూరిఫయర్ ను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు బల్ల కంటయ్య తెలిపారు .అదేవిధంగా పాఠశాల ఋణం తీర్చేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనంతభట్ల రాంబాబు పాల్గొన్నారు.

జీవో 217 రద్దు పట్ల మత్యకార నాయుకులు హర్షం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా టెక్కలి శాసన సభ్యులు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మత్యకారులు పట్ల తీసుకున్న నిర్ణయాలకు, మత్యకార సంఘాలు నాయకులు హర్షం వ్యక్తం చేసారు. కులవృత్తులపై జీవనం సాగించే వారి పొట్ట కొట్టే దుర్మార్గపు చర్యలకు సంబంధించి గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 217 జి ఓ రద్దు చేయాలని కొంతమంది ఎమ్మెల్యే లు అడిగిన ప్రశ్నకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి రద్దు చేస్తానని హామీ ఇచ్చి, మత్యకారులకు మరింత అభివృద్ధి చేస్తానని అన్నారని మత్యకార నాయకులు తెలిపారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో సూరాడ ధనరాజ్,, పిట్ట రాజులు, సూరాడ దాసురాజు, సూరాడ రాయుడు, పుక్కళ్ళ శ్రీనివాసరావు, వారాది చంటి, సూరాడ భీమారావు, దుమ్ము రాణాప్రటాప్, అర్ల దానేసు, బైపల్లి మోహన్ రావు, శ్రీరంగం రాజులు ఉన్నారు.

ఉత్తమ విద్యతోనే మానవునికి ఉన్నతి

విశాలాంధ్ర - సోంపేట : మనిషి జీవితం అత్యంత కీలకదశ విద్యార్థి దశ అని తద్వారా మనిషి ఉన్నత శిఖరాలు చేరుకోగలడని ఇటువంటి దశలో మనిషి నిర్లక్ష్యం చేయరాదని ప్రముఖ మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతి ఉద్భోదించారు. బుధవారం కొర్లాం గ్రామ పంచాయతీ బ్రాహ్మణ కొర్లాం ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు అందించిన విద్యాసామాగ్రి వితరణ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యతో పాటు సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని సమపాళ్లలో నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగపర్చుకుని ప్రభుత్వ బడులను ప్రోత్స హించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు సాహుకారి గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కొర్లాం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ తామాడ వాసుదేవరావు, గ్రామ పెద్దలు బంగారు పాపారావు, సంగారు ఢిల్లేశ్వరరావు, సంగారు రామస్వామి, కాంతారావు, ఉమామహేశ్వరరావు, తెప్పల రమేష్, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

600 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర - మెళియాపుట్టి : 600 లీటర్ల పులిసిన బెల్లపు ఊటలు ధ్వంసం చేసినట్లు పలాస డిటిఎఫ్ సీఐ రామచంద్ర కుమార్ తెలిపారు. నాటుసారా తయారీని అరికట్టడమే ధ్యేయంగా పై అధికారుల ఆదేశాల మేరకు సారా తయారీ స్థావరాలపై దాడుల నిర్వహణలో భాగముగా బుధవారం నాడు మండలంలోని దారిపేట గ్రామంలో డిటిఎఫ్, ఎస్ఈబి, ఇంటెలిజెన్స్ బృందాలతో సారా తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించమన్నారు. ఈ దాడుల్లో 600 లీటర్ల పులిసిన బెల్లం ఊటలతో పాటు 15లీటర్ల నాటుసారాని, సారా తయారికి ఉపయోగించిన ప్లాస్టిక్ డ్రమ్ములను సైతం స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ దాడుల్లో డిటిఎఫ్. సిఐ రామచంద్రకుమార్ తోపాటు ఎస్ఈబి ఎస్సై గణేష్, సిబ్బంది తదితరులున్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : మంచి లక్ష్యంతో రాబోయే డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సోంపేటకు చెందిన వియ్‌ఫర్‌యు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డి.జోగారావు, తదితరులు పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా మంగి శృతి అనే విద్యార్థిని దత్తత తీసుకుని ఆమె చదువుల కోసం సహకారం అంది స్తున్నారు. ఈ అమ్మాయి విజయనగరంలో డైట్‌లో టిటిసి పూర్తి చేసేందుకు సహకరించారు. వియ్ ఫర్‌యు సంస్థ గ్రంథాలయంలో బుధవారం ఆ అమ్మాయికి సూచనలు, సలహాలు అందించారు.

108లను ఆకస్మిక తనిఖీ చేసిన ఆరోగ్యశ్రీ 'డీసి'

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్ర ప్రదేశ్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నడపబడుతున్న 108 అంబులెన్స్‌ల పనితీరు ను పరిశీలించుటకై ఆరోగ్య శ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ప్రకాష్ జిల్లా కేంద్రం కి వచ్చి పలు 108 వాహనాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 108 వెహికల్‌లో ఉన్న పరికరాలు, మందులు, మరియు రికార్డులను పరిశీలించారు. ముఖ్యంగా కాలం చెల్లిన మందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే 108 ఉద్యోగులకు ఏ సమస్యా వచ్చిన తన దృష్టికి తెస్తే తప్పకుండా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఇయంటి పూజారి శ్రీనివాస రావు, పైలట్ జోగి ఆదినారాయణ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు పరిశీలన

విశాలాంధ్ర - రణస్థలం : ఎచ్చెర్ల నియోజకవర్గ రణస్థలం మండలం, రణస్థలం పంచాయతీలో బాత్రూంలో ఓడి ఇన్స్పె క్షన్ కోసం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు రణ స్థలంలో బాత్రూములు ఎలా ఉన్నాయని పరిశీలన చేశారు. సచి వాలయం ఉద్యోగస్తులకు దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పిన్నింటి భానోజీ నాయుడు, ఎంపీ డీవో, వీఆర్వో సచివాలయం ఉద్యోగస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువుల బస్తాలు పంపిణీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం మేఘ వరం రైతు సేవ కేంద్రం వద్ద బుధవారం మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు, మాజీ సర్పంచ్ పరపటి కళావతి రాజశేఖర్ రెడ్డి రైతులకు సబ్సిడీపై ఎరువులు బస్తాలను అంద జేశారు. ఈ సందర్భంగా దాసురాజు మాట్లాడుతూ ప్రభు త్వం రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచిందని అన్నారు. రైతులు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుప్రియ, రైతులు, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తో ఆర్థిక ఇబ్బందులు లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 15 వేల కోట్లు కేటాయించడంపై శ్రీకాకుళం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వాన సోమేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు కేటాయింపు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకారం, విద్యా నైపుణ్యాభివృద్ధికి రూ.1.48 లక్షల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకి రూ.1.52 కోట్లు కేటాయింపు తో దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపు వలన రాష్ట్రంలో ఉన్న మధ్య తరగతి ప్రజలు, మహిళలు, యువత, రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - రణస్థలం : ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయుట నిమిత్తం లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగించేందుకు మరియు ఇతర మరమత్తులు చేయుటకు రణస్థలం 33/11కెవీ సబ్ స్టేషన్ పరిధి లో గల జెఆర్‌పురం, దిగువ రణస్థలం, గరికపాలెం, బావరాజుపాలెం, దాన్నానపేట, గొల్లపేట తదితర గ్రామాలకు రేపు అనగా తేదీ 26-07-2024 న శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నము 02:00 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ డివిజన్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన మండల అధ్యక్షులు బగాది శేషగిరి

విశాలాంధ్ర - టెక్కలి : నియోజకవర్గ శాసన సభ్యులు మరియు రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక మత్స్య, సహకార బ్యాంకు, డైరీ డెవలప్మెంట్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు టెక్కలి జిల్లా ఆసుపత్రిని టెక్కలి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు బుధవారం ఆసుపత్రిని సందర్శించారు. ప్రతీ సమస్య డాక్టర్ల ను మరియు పేషంట్ లని అడిగి వివిధ సమస్యలు ను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బగాది శేషగిరి రావు మాట్లాడుతూ...రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు త్వరలోనే హాస్పిటల్ ను సందర్శించి, ఒక సమావేశం ఏర్పాటు చేసి మళ్ళీ హాస్పిటల్ కి పూర్వ వైభవం తీసుకొస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, మెండ దమయంతి, పోలాకి షణ్ముఖ్ రావు, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి, మల్లిపెద్ది మధు, పొన్నాడ రాజారావు, బుడంకాయల అభిలాష్, సాధు జోగారావు, ప్రఫుల్ల పరిడ, సోడిముడి శివకిరణ్, కోరాడ రాంప్రసాద్, ధవల శ్రీను, బగాది సునీల్, గండి చంద్రరావు, తోట రాజశేఖర్, గండి కృష్ణ, గేదెల చిన్నయ్య, పొట్నూరు చిరంజీవి, పొట్నూరు శంకర్, చంద్రశేఖర్, కరుకోల లక్ష్మణ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సహకరించాలని సీఎంకు ఎమ్మెల్యే ఎంజీఆర్ వినతి

విశాలాంధ్ర - కొత్తూరు : వెనుక బాటుకు గురైన నియోజకవర్గాన్ని అత్యధిక నిధులిచ్చి ఆదుకోవాలని సిఎం కు విన్నవించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సిఎం చంద్రబాబు నాయుడును కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని ఇచ్చారు రైతుల పంటలకు నీరు అందించేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లకు పూర్తి సహకారం అందించి, రహదారుల నిర్మాణాలకు, మరమ్మతులకు సహకారం అందించాలని కోరారు రాష్ట్రంలో అత్యంత వెనుకబాటుకు గురైన పాతపట్నం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ను సిఎం క్యాంప్ కార్యాలయంలో కలసి విన్నవించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంకు అత్యధిక నిధులను మంజూరు చేయాలని అలాగే రైతుల పంటలకు అనువుగా ఉండేందుకు మహేంద్ర తనయ, వంశధార నదులపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టల మంజూరుకు సహకారం అందించడం తోపాటు రహదారుల నిర్మాణానికి, మరమ్మతులకు నిధులు వెచ్చించాలని కోరగా సానుకూలంగా స్పందించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పాతపట్నం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని తెలియజేసినట్లు ఇక్కడ మీడియా ఎమ్మెల్యే గోవిందరావు. తెలిపారు.

తలసేమియా బాలునికి అండగా 'ఎస్ఎస్ సేవా ఫౌండేషన్'

విశాలాంధ్ర - సోంపేట : తలసేమియా వ్యాధితో గత ఐదేళ్లుగా తీవ్ర ఇబ్బంది పడుతున్న ఓ బాలునికి సోంపేటకు చెందిన ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ అండగా నిలిచింది. శ్రీకాకుళం, విజనగరం, విశాఖపట్నం జిల్లాల్లో తలసేమియా వ్యాధితో బాధ పడుతున్న వంద లాది మంది చిన్నారులకు నిరంతరం అండగా ఉంటూ తోడ్పాటు నందిస్తున్న ఎస్ఎస్ సేవా ఫౌండేషన్ చైర్మన్ దుద్ది శ్రీనివాస రావు, బుధవారం కవిటి మండలం వరక గ్రామానికి చెందిన ప్రవీణ్ పురియా అనే ఏడేళ్ల బాలునికి ఉద్దానం బ్లడ్ కేంద్రం ద్వారా రక్తాన్ని అందజేశారు. బాలుని తండ్రి నిరుపేద కావడంతో ప్రభుత్వ సహకారం కూడా ఆ కుటుంబానికి లేకపోవడంతో దుద్ది శ్రీనివాస్ సుమారు 10వేల రూపాయల విలువైన మందులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహాయం శూన్యం : తలసేమియా బాధితులకు ప్రతినెలా 10వేల రూపాయల పింఛను అందిస్తున్నట్లు గత ప్రభుత్వం పేర్కొనడం తప్పా ఇంత వరకు పింఛను మంజూరు చేయకపోవడంతో ఆ నిరుపేద కుటుంబం ఎంతగానో తల్లడిల్లుతుంది. ధరఖాస్తు విషయంలో అనేక కొర్రీలు వేయడంతో సమాచారం ప్రభుత్వం వరకు వెళ్లకపోవడం బాధితునికి పింఛను అందక పోవడం ఆ కుటుంబానికి పెద్ద భారంగా మారింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైన ఈ బాలుడి విషయంలో స్పందించి కుటుంబానికి న్యాయం చేస్తారని అందరూ ఆశిస్తున్నారు.

సిమెంట్ ప్లేట్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చెయ్యండి

విశాలాంధ్ర - టెక్కలి : నిత్యం రద్దీగా ఉన్న రహదారి కొన్ని రోజుల నుండి బోసిపోయింది. వివరాల్లోకి వెళితే... టెక్కలి మండలంలో స్థానిక చిన్న బజార్ రహదారిలో ఉన్న ఎర్రన్నాయుడు పార్క్ ఎదురుగా ఓ డ్రైనేజ్ పైనున్న సిమెంట్ ప్లేట్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీనివలన చిన్నబజార్ లో ఉన్న చాపలు, కూరగాయల దుకాణాలు, కిరాని దుకాణాలు, చికెన్ మటన్ దుకాణాలు మరియు పశువుల ఆసుపత్రి కి వెళ్లడానికి టెక్కలి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారస్తులకు అనుకున్నంత వ్యాపారం జరగక నష్టపోతున్నారు. ప్రధానంగా వ్యాపారస్తులు అమ్మటానికి సరుకులను రిక్షాల పై, ఆటోలపై ఆ మార్గంలో తీసుకు వెళ్లలేక ఉన్న సరుకుని అమ్మలేక చాలా నష్టపోతున్నామని వ్యాపారస్తులు వాపో తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, డ్రైనేజ్ పై సిమెంట్ ప్లేట్లు నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని జిల్లా కన్వీనర్ లింగరాజు చిట్టి బారికి, వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

దత్తత తీసుకున్న విద్యార్థినిలకు నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - పొందూరు : అమెరికాకు చెందిన తెలుగు దంపతులు రామ్ మైనేని మరియు సుష్మలు దత్తత తీసుకున్న ఇద్దరు విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు హెచ్ ఎం బల్ల కంటయ్య అందజేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మంచి మార్కులు సాధించి ఐఐఐటి లకు ఎంపికైన మెట్ట లక్ష్మి మరియు కూన రేవతి లను గతంలో వీరు దత్తత తీసుకుని విద్యార్థినిలకు అవస రమైన ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారు. వీరిరువురు ఐఐఐటి లకు ఎంపిక కావడంతో ప్రస్తుతం ఎనిమిది వేల రూపాయలు హెచ్ఎం ద్వారా అందజేశారు. తాడివలస ఉన్నత పాఠశాల నుంచి గతంలో దత్తత తీసుకున్న 6గురు విద్యార్థుల్లో లక్ష్మి, రేవతి లు ఉన్నారు. ప్రస్తుతం అందరూ పాఠశాల విడిచి ఉన్నత చదువులు చదువుతున్నారు. ఉన్నత చదువులకు అవసరమైన ఫీజులు వీరు చెల్లిస్తున్నారు.

బీజేపీ బడ్జెట్ బహు బాగు..ఏపీ అభివృద్ధికి భారీగా నిధులు

బీజేపీ నేత సిరిపురం

విశాలాంధ్ర - కొత్తూరు : బీజేపీ ప్రభుత్వం ప్రేవేసే పెట్టిన కేంద్ర బడ్జెట్ అమోఘం గా ఉంది ఏపి రాష్ట్రానికి నిధులు భారీగా కేటా యించడం ఓ శుభ పరిణామం అని పాత పట్నం నియోజిక వర్గం సీనియర్ నేత సిరిపురం తేజేశ్వరరావు అన్నారు ఏపి రాజదాని అమరావతి నిర్మాణానికి 15 వేల లక్షల రూపాయిలు నిధులు ఇచ్చిన ప్రదాన మంత్రి నరేంద్రమోడి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారంన్‌కు బీజేపీ నేత సిరిపురం కృతజ్ఞతలు తెలుపుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామరస్య ధోరణిలో ఉన్నప్పుడే ఏ రాష్ట్రమైనా అభివృద్ధి సాధ్యం అని ఆయన అన్నారు ఇక పోలవరం ప్రాజెక్టు కు పూర్తి స్థాయిలో నిధులు ఇవ్వడం జరుగు తుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం లో తెలిపారు. విశాఖా స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కూడా సహకారం వెనుక బడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు రాష్ట్రం గుండా వెల్లె జాతీయ రహదారులకు నిధులు బడ్జెట్‌లో ఇచ్చారు అని బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరావు అన్నారు.

హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి

విశాలాంధ్ర - టెక్కలి : ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి వారైన ఎస్ హెచ్ ఆర్ తేజ చక్రవర్తి మల్ల తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం టెక్కలిలో ప్రభుత్వ వైద్యశాల కూడలి వద్ద, జాతీయ రహదారి కూడలి మరియు జగతిమెట్ట కూడలిలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో ఆయన మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు కూడా హెల్మెట్ వినియోగంపై అవగాహన కలిగివుండాలని, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, అలాగే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిభందనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ప్యానెల్ న్యాయవాది పి మధుబాబు, న్యాయవాది పి ఆనందరావు, టెక్కలి ఎస్ఐ వి వెంకటేశ్వరరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాలల్లోని సమస్యలపై విద్యాశాఖ మంత్రికి డిటిఎఫ్ ఫిర్యాదు

విశాలాంధ్ర - పొందూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కెజిబివి పాఠశాలల్లోని బోధన మరియు బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఫిర్యాదు చేసినట్లు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న మరియు ప్రధాన కార్యదర్శి పేడాడ క్రిష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ మంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చిందని వారు తెలిపారు.

ఆధార్ నవీకరణ తప్పనిసరి : డిఎల్‌డిఓ వాసుదేవరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : గ్రామ, వార్డు సచివాలయాలలో ఈనెల 23 నుండి 27 వరకు చేప దుతున్న ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని డి.ఎల్.డి.ఓ మరి యు జిల్లా గ్రామ, వార్డు సచివాల యాల నోడల్ అధికారి వాసుదేవ రావు సూచించారు. ఈమేరకు బుధవారం పురపాలక పరిధి కృష్ణాపురం వార్డు సచివాలయం లో జరుగుతున్న ఆధార్ నమోదు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా నమోదు ప్రక్రియ మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకా లకు ఆధార్ తప్పనిసరి చేసిం దని, కావున అందరూ ఆధార్ నవీకరణ తప్పనిసరిగా చేసు కోవాలని కోరారు. 0-5 సంవ త్సరాల చిన్నారులకు ఆధార్ నమోదు, 5 మరియు 15 సంవ త్సరాల బాల బాలికలకు బయోమెట్రిక్ నవీకరణ, ఆధార్ కార్డు పొంది 10 సంవత్సరాలు దాటిన వారు వారి నివాస ధ్రువీకరణ పత్రం నవీకరణ (డాక్యుమెంట్ అప్డేషన్), ఆధార్ కు సెల్ నంబరు జోడింపు వంటివి తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. లే ని పక్షంలో ఆధార్ ద్వారా పొందే అన్నిరకాల పౌర సేవలకు, ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలకు ఆటంకం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నిర్లిప్తత వీడి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేకంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల సిబ్బందితో సమన్వయం చేసుకుని ఆధార్ నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని చెప్పారు. తనిఖీలో ఆమదాలవలస ఎంపిడిఓ వాసుదేవరావు, ఏ.వి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ముందుకు వచ్చిన సముద్రం..కోతకు గురైన తీరం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం చిన్న కర్రివానిపాలెం, కొత్తపాలెం తీరంలో సముద్రం ముందుకు రావడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. బుధవారం ఉదయం సాధారణ స్థాయి కంటే 50 అడుగుల మేర ముందుకు వచ్చి స్థిరంగా నిలకడగా ఉండడంతో ఆందోళన రేకెత్తింది. దీనికి తోడు అలలు తీవ్రతతో తీరం కోతకు గురైనది. దీంతో మత్స్యకారులంతా ఆధరాభాదరాగా బోట్లు, వలలు సురక్షిత ప్రదేశాలకు తరలించే పనిలో పడ్డారు. రోజంతా ఇదే జోరు కొనసాగింది. తుఫాన్ సమయాల్లో సముద్రం ఇలా ముందుకు రావడం.. కొద్ది అడుగులు నిలకడగా ఉండిపోవడం సర్వసాధారణ మవుతున్నట్లు మత్స్యకారులు తెలిపారు. ఇలాంటి పరిణామాలతో భవిష్యత్తులో ఎలాంటి పరిణామాలు వాటిల్లతాయోనని ఆందోళన చెందుతున్నారు.

ఆగష్టులో బీఆర్ఎయూలో జాతీయ సెమినార్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : "డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటలో కామర్స్ అండ్ మేనేజ్మెంటు విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల 30,31 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ సెమినార్కు సంబంధించి బ్రోచర్ను వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని బుధవారం ఆవిష్కరించారు. ఈ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ కె. అచ్యుతరావు కన్వీనర్గా డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్, హ్యూమన్ రిసోర్స్ వే సీనేజ్మెంటు అనే అంశంపై ఈ సెమినార్ను నిర్వహిస్తారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో

వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అనూరాధ పాల్గొన్నారు.

నిబద్ధత గల జర్నలిస్ట్ 'కూన'

కూన పాపారావు సంతాప సభలో వక్తలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వృత్తి పట్ల, జర్నలిస్టుల సంఘం పట్ల నిబద్ధతగల జర్నలిస్టుగా, నాయకుడిగా దివంగత కూన పాపారావు చేసిన సేవలు అమూల్యమైనవని వక్తలు కొనియాడారు. బుధవారం ఉదయం స్థానిక గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆయన సంతాప సభలో పలువురు మాట్లాడారు. ఒక పల్లెటూరులోని మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించి, కులాంతర వివాహం చేసుకొని, తన కుమార్తెకు కూడా కులాంతర వివాహం చేసి వ్యక్తిగత జీవితంలోనూ ఆదర్శంగా జీవించారని వారు గుర్తు చేసుకున్నారు. ఒక గ్రామీణ విలేకరిగా జీవితం ప్రారంభించి, జర్నలిస్టుల సంక్షేమ కోసం, హక్కుల కోసం ఏపీయూడబ్ల్యూజే తరపున రాజీలేని పోరాటం చేశారని తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, జాతీయ యూనియన్ కౌన్సిల్ సభ్యునిగా ఆయన చాలా చొరవతో, ఎంతోమందికి చేరువుగా నిలిచారని చెప్పారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతాడ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ ఈశ్వరరావు, సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం.వి మల్లేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకాల రామారావు, సామ్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సింగూరు శ్రీనివాస్, కుంచె చిన్నారావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఎస్ నవచైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, కార్మిక సంఘ నాయకులు టి తిరుపతిరావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు విఎస్ నాయుడు, బారుకుల శ్రీనివాస్, జీవి నాగభూషణ్, చల్ల గణపతి రావు, కే భాస్కరరావు, శ్రీనివాస్, జీవీఎన్ మూర్తి, కొంగరాపు కృష్ణ, రహీం, సత్యనారాయణ, బద్రి, మొదలవలస ప్రసాదరావు, ప్రవీణ్ కుమార్, టి వరప్రసాద్ తదితరులు కూడా మాట్లాడారు.

సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుదాం

రోటరీ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - ఆమదాలవలస : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆ లక్ష్యంతోనే ముందుకు సాగాలని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కళ్యాణ మండపంలో నూతన క్లబ్ సభ్యుల వికా రానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లా డారు. కొత్త సభ్యులకు సేవలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. సమిష్టిగా క్లబ్బు సేవలు ముందు కు నడపాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ సేవలు విస్తరిం చి ఉన్నాయని వీటిని ఆదర్శవం తంగా ముందుకు సాగించాలని అసిస్టెంట్ గవర్నర్ రజనీకాంత్ తెలిపారు. 2024- 25 సంవత్స రానికి ప్రెసిడెంట్గా పి తేజ లక్ష్మి సెక్రెటరీగా జే రవిబాబు మిగిలిన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశా రు. సేవా భావంతో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో వాటర్ సభ్యులు పనిచేయాలని గవర్నర్ తెలిపారు. ఆముదాలవలస లో రోటరీ భవన నిర్మాణానికి రొటీరి యన్స్ స్థలం సమకూర్చాలని నివేదికలో వివరించారు. ఆ స్థలా నికి పూర్వపు కార్యదర్శ బుడు మూరు శ్రీనివాసరావు 5 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతానని తెలిపారు. దీనికి స్పందించిన రోటరీ గవర్నర్ తో పాటు సభ్యులు భవన నిర్మా ణానికి తమ వంతు సాయం చేస్తా మని ప్రకటించారు. క్లబ్ తరఫున కొత్త సభ్యులను చేర్పించారు. పేదలకు సహాయాన్ని నూతన అధ్యక్షులు కార్యదర్శి అందించా రు. ప్రముఖ సేవకులు ఇరువుర ను సన్మానించి అభినందించారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకా రానికి అతిథులు విశిష్ట అతిథు లు పాత్రుని పాపారావు, జెకె వెంక బాబు, టీ మధుసూదనరావు, కే హరిప్రసాద్, పేడాడ వెంకట ప్రతా ప్ కుమార్, రవికుమార్ తదిత రులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఇండియన్ రెడ్ క్రాస్

స్పందించి సపర్యలు చేసి, చక్రాల కుర్చీ అందించిన వైనం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం నగరంలో పలు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలకు ఔరా అనాల్సిందే. స్థానిక కృష్ణాపార్క్ వద్ద అంగవైకల్యంతో బాధపడుతూ, ఒంటరిగా యాచకం చేస్తూ కాలం గడుపుతున్న అచ్యుతరావు, వయసు సుమారు నలభై సంవత్సరాలు, ఒంటి కాలుతో నడుస్తూ, యాచకం చేస్తుండగా శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావుకు తారసపడగా, చలించిన సేవాశీలి, తక్షణ చర్యగా రెడ్ క్రాస్ ప్రతినిధులు నంది. ఉమా శంకర్. జి.పవన్ కుమార్లకు తెలియజేయగా, అచ్యుతరావును రెడ్ క్రాస్ కార్యాలయం కు దగ్గరుండి పట్టుకుని వచ్చి సపర్యలు చేసి, మూడు చక్రాల కుర్చీని బుధవారం రెడ్ క్రాస్ అడ్మిన్ ప్రాంగణంలో అందించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ఆపన్నస్థులకు ఆదుకోవలసిన బాధ్యత మనందరిదని, ముఖ్యంగా యువతలో మార్పు రావాలని అన్నారు. అనంతరం అచ్యుతరావ్ కు దగ్గరుండి దంతాలను శుభ్రం చేసి, స్నానం చేయించి, దుస్తులు ధరింపజేసి సపర్యలు చేసిన నంది. ఉమా శంకర్, జి. పవన్ కుమార్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజర్ బి.సతీష్, ట్రైనింగ్ మేనేజర్ జి.రమణ, డాక్టర్ చిరంజీవి , సిఎస్ .ఆర్.ఎం ఓ శివ ప్రకాష్, బీఎస్సీ మెడికల్ ఆఫీసర్, రెడ్ క్రాస్ సభ్యులు సత్యం నాయుడు, సత్యనారాయణ, ఉర్లం. శివతేజ తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండలంలో వివిధ పాఠశాలల్లో శిక్ష సప్తహ కార్యక్రమాలు

విశాలాంధ్ర - నందిగాం : మండలం పాఠశాల ల్లో ఉన్నత పాఠశాలల్లో బుధవారం శిక్ష సప్త కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. తామరాపల్లి ఎంపీపీ స్కూల్ ప్రాథమిక పాఠశాలలో పలువురు విద్యార్థిని విద్యార్థులు సంబంధించి సామాజిక అక్షరములను తయారు చేశారు. సోమవారం నుండి వారం రోజులు వరకు ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టవలసిన బాధ్యత ఉందని మండల విద్యాశాఖ అధికారి నరసింహులు అన్నారు. అభివృద్ధికి సంబంధించిన అంశాలు ప్రణాళికలు బోధన అభ్యసన సామాగ్రి తయారుచేసి ప్రదర్శించడం విజ్ఞానం పెంపొందిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు గ్రామీణ ప్రాంత సాంప్రదాయాలను తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల శంకర్రావు, వనిత కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుని సేవలు మరువలేనివి : గ్రంథాలయాధికారిని అనురాధ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : గ్రంధాలయాల అభ్యున్నతి కోరకు ఎంతగానో కృషి చేసిన మహనీయుని సేవలు మరువ లేనివని మెళియా పుట్టి గ్రంధాలయధికారిని అనురాధ అన్నారు. గ్రంధాలయా ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య 134వ జయంతోత్సవం సంధర్భంగా బుధవారం మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక శాఖాగ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య చేసిన సేవలను గూర్చి విద్యార్థులకు అనేక అంశాలను తెలియపరిచారు. ఈ జయంతోత్సవ కార్యక్రమంలో ఆమెతోపాటు నలంద పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు జె.హరినాథ్, గాయిత్రి, పలువురు విద్యార్థులు తదితరులున్నారు.

ఉపాధి దస్త్రాలు సిద్ధం చేయండి : ఏపీవో రవి

విశాలాంధ్ర - మెళియాపుట్టి : జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీకి సమర్పించవలసిన దస్త్రాలను సత్వరమే సిబ్బంది సిద్ధం చేయాలని ఉపాధి హామీ ఏపీఓ తెంబూరు రవి, ఈసీ ఆదినారాయణరెడ్డిలు తెలిపారు. మండల కేంద్రంలో గల స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం మండలంలో 37 గ్రామ పంచాయతీల దస్త్రాలను పరిశీలించారు. కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చేనెలలో మండలంలో ఉపాధి హామీ పథకం లో నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ జరుగుతుందని దానికి సంబంధించిన రికా ర్డులు క్షేత్రస్థాయిలో సిద్ధం చేయాలని, ఎక్కడ ఎటువంటి సమస్యలు రాకుండా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో రవితోపాటు ఈసీ ఆదినారాయణరెడ్డి, సాంకేతిక, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులున్నారు.

వేదవ్యాస రామానుజ ఆశ్రమంలో ధ్వంసం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : తోటపాలెం పరిధిలోని వేదవ్యాస రామానుజ ఆశ్రమంలో గతంలో పనిచేసిన ఇద్దరు వ్యక్తులు చొరబడి పలు వాటిని ధ్వంసం చేశారని ఆశ్రమ వ్యవస్థాపకులు పొన్నాడ మధుసూదన రామానుంజేయదాసు బుధవారం స్థానిక పోలీసు స్టేషన్కు ఫిర్యాదుచేశారు. తోట పాలెం గ్రామానికి చెందిన తల్లికొడుకులైన పందిరి గోవిందమ్మ, సాయికిరణ్ రెండు నెలల క్రితం వరకు ఇదే ఆశ్రమంలోనే పనిచేశారన్నారు. అయితే ఈ నెల 16వ తేదీన వీరిద్దరు ఆశ్ర మంలోని వాటర్ ట్యాంకు, టాప్లు, పైపులను విరగొట్టారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆశ్రమ వ్యవస్థాపకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐఎస్.చిరంజీవి తెలిపారు.

నూతన హాస్టల్ భవనాలు నిర్మించాలి : ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్.రవి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్రభుత్వ బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థులు వివిధ రకాల సమస్యలు ఎదుర్కొంటున్నా అధి కారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఏ.ఐ.ఎస్.ఎఫ్ అభిప్రాయ పడింది. ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుతో ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి మంగళవారం, బుధవారం నియోజక వర్గంలో పర్యటించి హాస్టళ్ళలో రాత్రి బసలు చేసి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్ ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టళ్ళను పాతబడిన పాడుబడిన భవనాల్లోనే నిర్వహిస్తున్నారని, విద్యార్థుల ప్రాణాలకు విఘాతం కల్గించేలా ఉన్న బిల్డింగ్ల స్థానంలో నూతన భవనాలు నిర్మాణాలు చేప ట్టాలని డిమాండ్ చేసారు. గత రాష్ట్ర ప్రభుత్వం మెనూ ఏమో విపరీతంగా పెంచారే తప్ప, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తక్షణమే మెస్ ఛార్జీలు పెంచా లని డిమాండ్ చేశారు. జిల్లాలో హాస్టళ్ళ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరారు. హాస్టళ్ళలో కనీసం లైట్లు ఫ్యాన్లు లేవని, టాయిలెట్స్ క్లీన్ చేయడానికి వార్డెన్లు తమ సొంత డబ్బులతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో జనవరి నుంచి మెస్ బిల్లులు, నవంబర్ నెల నుంచి ఇప్పటిదాకా కాస్మోటిక్ చార్జీలు అందలేదని పేర్కొన్నారు. హాస్టల్ విద్యార్థులకు ట్యూటర్లుగా ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక సంవత్సరం నుంచి జీతాలు చెల్లించలేదని, తక్షణమే ట్యూటర్ల జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి నియోజకవర్గంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ఆగస్టు 6వ తేదీన కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతి యుతంగా మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడు తున్నామని, ఆ ధర్నాను విద్యార్థులు విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ నాయకులు సోమేశ్, లోకనాథం పాల్గొన్నారు.

ఐటిఐలు మిగిలిన సీట్లకు 27న కౌన్సిలింగ్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ప్రభుత్వ ఐటిఐలో డిఎల్టిసిలో మిగిలిన సీట్లకు రెండు భావిత కౌన్సిలింగ్ ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ ఎండ మోహన్రావు తెలిపారు. హాజరు కాబోయే విద్యార్థులు వారి యొక్క నిజరూపత్రాలు, రెండు ఫోటోలతో ఉదయం 9 గంటలకు ప్రభుత్వ ఐటిఐ శ్రీకాకుళం టు హాజరుకావాలని కోరారు.

పకృతి సేద్యంతో మేలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ప్రస్తుతం రసాయినిక పదార్థాలతో పంటలు పండిస్తున్నారని, వాటి వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ లెక్చరర్ టి. బృందావనం అన్నారు. డిగ్రీ తృతీయ సంవత్సరం 5వ సెమిస్టరు చదువుతున్న విద్యార్థులకు బుధవారం బొటానికల్ ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. అందులో భాగంగా పుట్టగొడుగులు పెరిగే పరిస్థితుల గురించి వివరిస్తూ విషపూరిత పుట్టగొడుగులకు, ఆహారంగా ఉపయోగపడే పుట్టగొడుగులకు మధ్య తేడాలు వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ రబిన్ కుమార్ పాఢి మాట్లాడుతు పుట్టగొడుగులు మన ఆరోగ్యానికి మంచి ప్రోటీన్లు, విటమిన్స్ అందిస్తాయని వర్షాకాలంలో ప్రకృతి సిద్ధంగా లభించే పుట్టగొడుగుల వల్ల ఆరోగ్యానికి మంచి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - నందిగాం : సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ జి శంకర్రావు తెలిపారు. నందిగాం తామరపల్లి, పెంటూరు, కనితూరు, హరిదాసు పురం, గోల్లూరు, నందిగామ సబ్ స్టేషన్ 33/11కెవీ నందు మరమ్మత్తులు చేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అన్నారు. వీలైనంతవరకు కొన్ని గ్రామాలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్పీని కలిసిన లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ప్రతినిధులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : లయన్స్ క్లబ్ సెంట్రల్ సేవలు విస్తృతం కావాలని శ్రీకాకుళం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేశ్వర రెడ్డి అన్నారు. జిల్లా నూతన ఎస్పీని లయన్స్ క్లబ్ సెంట్రల్ ప్రతి నిధులు మర్యాద పూర్వకంగా కలసి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అధ్యక్షులు బొడ్డేపల్లి .సురేష్ వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ నిత్య సేవలలో భాగంగా మీరు చేస్తున్న సేవలు అమోఘమని, వర్షాకాలంలో ఎక్కువ మొక్కలు నాటే కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టడం మంచి ఆలోచనని తెలిపారు. మీ క్లబ్ ద్వారా నిరంతర సేవలు కొనసాగిస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. భవిష్యత్ కార్య చరణలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తే అందుకు పూర్తి సహకారం మా నుండి అందిస్తామని తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ జోన్ చైర్మన్ పొన్నాడ రవి కుమార్, మెంటార్ నటుకుల మోహన్, డిసి డాక్టర్ బి. దేవ భూషణం, సెక్రెటరీ డా. పైడి సింధుర, సహకారంతో సేవలను మరింత విస్తృతం చేస్తామని డాక్టర్. బొడ్డేపల్లి. సురేష్ తెలిపారు. సభ్యులు ఉర్లం. శివతేజ, పొడుగు. చరణ్ తదితరులు పాల్గొన్నారు.

26,27 తేదీల్లో ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు సర్టిఫికేట్ల పరిశీలన

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఆర్జీయూకేటీ పరిధిలోని శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి ఇక్కడి క్యాంపస్లో ఈ నెల 26,27 తేదీల్లో సర్టిఫి కేట్లను పరిశీలిస్తామని క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కేవీజీడీ బాలాజీ తెలిపారు. దీనికి సంబంధించి ఏర్పాట్లపై ఆయన బుధవారం అధికారులతో సమీక్షించారు. 26న 515 మంది. 27న 521 మంది విద్యార్థుల సర్టిఫికేట్లను పరిశీలిస్తామన్నారు. సర్టిఫికేట్ల పరిశీలనకు 100 మంది అధ్యాపకులతో 15 బృందాలను ఏర్పాటుచేశామన్నారు. విద్యార్థులు అవసరమైన సర్టిఫికేట్లతో హాజర కావాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిరాక్స్, పాస్పోర్ట్ ఫోటోలకు వీలుగా క్యాంపస్లో అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే విద్యార్థులు, తల్లిదండ్రులకు వారి సొంత ఖర్చులతో భోజనం చేసేందుకు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. వర్షం పడినా ఎలాంటి ఆటంకం కలుగకుండా టెంట్లు ఏర్పాటుచేస్తున్నామని చెప్పార పి. కౌన్సెలింగ్ కోఆర్డినేటర్ పి.గోవర్ధన్, ఏవో ముని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణంతో ప్రాణాలు పదిలం

ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మెట్ట సుధాకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : హెల్మెట్ ధారణతో (శిరస్త్రాణం) మన ప్రాణాలతోపాటు పరుల ప్రాణాలు కూడా పదిలమని శ్రీకాకుళం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మెట్ట.సుధాకర్ అన్నారు. జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్ష్యులు కూన.అనిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జేసీఐ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక పాతబస్ స్టాండ్ శ్రీ పొట్టి శ్రీరాములు కూడలి వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఎస్.ఐ మెట్ట.సుధాకర్ మాట్లాడుతూ నగరంలో పలు కూడలిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దానికిపూర్తి బాధ్యత మనదేనన్నారు. గమ్యానికి తొందరగా చేరుకోవాలనే అత్యుత్సాహంతో వాహన చోదకులు అతివేగంతో వెళ్తున్నారని, అతివేగంతో మనం ప్రమాదంలో పడటమే కాకుండా, ఎదుటి వారి ప్రమాదానికి కూడా కారకులవుతున్నామన్నారు. వాహనచోదకులు తమ తమ కుటుంబ సభ్యుల కోసం ఆలోచించి ఇప్పటికైనా వాహనాలను హెల్మెట్ ధరించి, జాగ్రత్తగా నడపాలన్నారు. అధ్యక్ష్యులు కూన అనిల్ కుమార్ మాట్లాడుతూ గమ్యానికి పది నిమిసాలు ఆలస్యమైనా, సురక్షితంగా చేరుకోవాలని, మన అతివేగంతో జరిగే ప్రమాదాలతో జరగరానిది జరిగితే కుటుంబమంతా బాధపడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్ష్యులు ఉర్లం. శివతేజ, జేసీఐ శ్రీకాకుళం మెయిన్ ట్రెజరర్ మధు, ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాస్, డైరెక్టర్ పద్మభూషణ్. సాయి, నంది. ఉమా శంకర్, జి.పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి : ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణ మూర్తి

విశాలాంధ్ర - ఆమదాలవలస : మధ్యంతర మృతిని వెంటనే నూ తన ప్రభుత్వం ప్రకటించాలని ఎస్టి యు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమ ణమూర్తి అన్నారు. కొత్తగా కొలు వుదీరిన నూతన ప్రభుత్వం పై ఉద్యోగ, ఉపాధ్యయులు అంతా గంపెడు ఆశలతో ఉన్నారని వారి ఆశలు నెరవేరేలా నూతన ప్రభు త్వం చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలు పేరు కుపోయి ఉన్నాయని వాటిని పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభస్తార ని ఎదురు చూస్తున్నారని ఎస్ టి యు నాయకులు కోరారు. బుధ వారం లక్ష్మీ నర్సు పేట మండలం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా పలు పాఠశాలలను సందర్శించారు. రావిచెంద్రి జిల్లా

పరిషత్ ఉన్నత పాఠశాలలో మా ట్లాడుతూ తల్లికి వందనం పథకా న్ని ఒక్క ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేయాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి పాటుపడాలని కోరారు. ఉ ద్యోగుల పెండింగ్ బకాయిలపై కూడా శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గురుగు బెల్లి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు 117రద్దు చేసి ప్రాథమిక పాఠశా లలను బలోపేతం చేయాలని కోరారు. ప్రతీ ఉన్నత పాఠశాలకు గజిటెడ్ హెడ్ మాస్టర్ ను ఇవ్వా లని పన్నెండవ వేతన సవరణ కమీషన్ ఏర్పాటు చేసి వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించా లని, ఇంగ్లీష్ మాధ్యమానికి సమాంతరంగా తెలుగుమీడి యం ను కొనసాగించాలన్నారు. తాత్కాలిక సర్దుబాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశం లో జిల్లా ఆర్థికకార్యదర్శి పి. రామకృష్ణ, మండల అధ్యక్షులు బి.సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్నాథస్వామి ఆలయానికి వితరణ

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో పునఃనిర్మాణంలో ఉన్న జగన్నాథస్వామి ఆలయ ఒకు ఆ గ్రామానికి చెందిన మండల. జగన్ 6000 ఇటుకలు, 50 బస్తాల సిమెంట్ను కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డి.దుర్యోధన, తిరుపతి బెహరా, ఖగపతి బెహరా, గౌతమ్ బెహరా, ప్రేమానంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : క్రీడల్లో విద్యార్థులు రాణించాలని మండల విద్యాశాఖాధికారులు జె చిన్నవాడు, డి.అర్జునుడు అన్నారు. బుధవారం సంతబొమ్మాళి ఎం.జె.పి గురుకుల పాఠశాల ఆవరణంలో శిక్ష సప్త కార్య క్రమంలో బాగంగా, స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ కాంపిటేషన్ ను ఉద్దేశించి వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు క్రీడలు పట్ల అంకిత భావం, క్రమశిక్షణ కలిగి ఉంటే క్రీడల్లో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని వారన్నారు. ఈ కార్యక్రమంలో యంజేపి పాఠశాల ప్రిన్సిపల్ ఎం. కృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు జె.ఈ. అశోక్, ఉపాద్యాయులు రామ్ప్రసాద్ రావు, మార్పు సుధ, ఇతర ఉపాద్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థులకు ఒత్తిడి తొలగించి మానసిక ఉల్లాసం కలిగించేవి క్రీడలని ఇన్చార్జి హెచ్ఎం నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలో గల ముత్యాల పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షాసప్తః మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడల పోటీలు నిర్వహించారు. ఆటల వలన విద్యార్థుల్లో సమస్య పరిష్కార నైపుణ్యం అలవాటు అవుతుందని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కింజరాపు రామకృష్ణ అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పలరాజు,ఎన్ కృష్ణ, సింహాచల అంకులో, నాగమణి, మొర్రి గోపి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో వర్షపు నీరు

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో తొలిసూరపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రంలో కొద్దిపాటి వర్షానికి బిల్డింగ్ స్లాబ్ అక్కడక్కడ పెచ్చులూడిపోతుండడంతో గదిలో నీరు కారి నిల్వ ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఇలాగే ఉందని, బిల్డింగ్ వెనుక వైపు పిచ్చి మొక్కలు పెరిగిపోయి అట్టువైపు నుండి దోమలు, పాములు గదిలోకి వచ్చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు కోరుతున్నారు.